# GOVERNMENT DEGREE COLLEGE, HAYATHNAGAR

## JIGNASA PROJECT

## SUBJECT:TELUGU

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్

## జిజ్ఞాస ప్రాజెక్ట్

## విషయము:తెలుగు

# అంశం: తెలుగు సాహిత్యంలో స్వాతంత్రోద్యమ గేయాలు

## TOPIC: TELUGU LYRICAL POETRY IN FREEDOM MOVEMENT

## SUPERVISOR: Dr. K. SURESH.

---

STUDENTS:

1. P. KAVITHA B.Com III Year
2. B. BHAVANI. B.Com II Year
3. U. SUSHMA . B.Com II Year
4. G.SUDARSHAN. B.Com II Year
5. TAHASIN BEGUM. B.A. II Year

# ప్రవేశిక

- భారతదేశం స్వాతంత్ర్యం పొంది 75 సంవత్సరాల “ఆజాదిక అమృత్ మహోత్సవాలను” జరుపుకుంటున్న శుభ సందర్భంలో యువతలో దేశభక్తిని పెంపొందించుటకుఈ అంశాన్ని ఎన్నుకోవడం జరిగింది.
- సమాజం సాహిత్యానికి పునాది. సామాజిక పరిస్థితులకు అద్దం పట్టగలిగే సాహిత్యం, చైతన్యం కలిగించగల సాహిత్యం సామాజిక సాహిత్యంగా నిలుస్తుంది.
- సాహిత్య ప్రక్రియల్లో బలమైన ప్రక్రియ కవిత్వం. కవితాప్రక్రియల్లో బలమైన వ్యక్తీకరణ సామర్థ్యంతో పాటు రసార్ద్రతను మోసుకుపోగల ప్రక్రియ గేయం.
- గానగుణం గేయాన్ని సులభంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్ళగలిగింది.

- స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి కవిత్వానికి ఉద్వేగాన్ని చేకూర్చింది గేయమే.
- గానయోగ్యత, లయ, సౌందర్యం, తాళప్పు ఇంపు, నాదపుసొంపు, మానవ సంవేదనల వ్యక్తీకరణకు అందాన్ని కూర్చినట్టే, ఉద్యమాలకు ఉద్వేగాన్ని, ఉద్రేకాన్ని కూర్చింది గేయమే.
- పండిత, పామర జనరంజకంగా గజ్జెకట్టి ఆడింది - ఆడించింది కూడా గేయమే.

- స్వాతంత్ర్యోద్యమంగా మారిన జాతీయోద్యమం ఎంతోమంది కవుల్ని పుట్టించింది. కఠోరమైన నిర్బంధాలను తెంచుకొని కవులు కదం తొక్కారు.
- జాతీయభావన, స్వాతంత్ర్య కాంక్ష, దేశభక్తి, మేలుకొలుపు, అస్పృశ్యతా నిరసన, సత్యాగ్రహం, గాంధీ వ్యక్తిత్వం, జెండామహాత్మ్యం, నాయకుల త్యాగాలు, ప్రేరణ మొదలైన అనేక అంశాలను కవితావస్తువులుగా చేసుకొని గేయాలుగా రూపొందించారు.
- ఎందరో తెలుగు కవులు. తమ గేయాలతో ఉద్యమానికి ఊపిరిపోసిన కొందరు కవుల గురించి, వారి గేయాల గురించి తెలుసుకుందాం.

# లక్ష్యం

- స్వాతంత్ర్యోద్యమ పోరాటానికి ఊపిరిలూదిన తెలుగు గేయకవుల రచనలు తెలుసుకోవడం.
- ఆయా గేయాలలో మౌలికంగా కనిపించే లక్షణాలను విశ్లేషించి చూడడం ఈ ప్రాజెక్ట్ ప్రధానోద్దేశం.

# <u>పరిధి</u>

- ఈ పరిశోధనా వ్యాసం కేవలం ఖండకావ్యాలు, గేయాల పరామర్శకే పరిమితమైంది.
- సందర్భానికి వన్నె తెచ్చిన ఖండికలను, గేయాలను కవుల ఆధారంగా విశ్లేషించడం జరుగుతుంది.
- అయినా వస్తువైవిధ్యాన్ని, రచనా వైవిధ్యాన్ని సమాజంలో దాని ప్రతిఫలనాన్ని పరిశీలించడం జరిగింది.

# గురజాడ అప్పారావు

- జాతీయోద్యమం ఆంధ్రదేశంలో రాకముందునుంచే జాతీయతన్నా, సంఘ సంస్కరణమన్నా చక్కని అవగాహన ఉన్న మహామనిషి గురజాడ.
- బానిసత్వాన్ని నిరసిస్తూ ఆనాడే అప్పారావుగారు దేశాభిమానం, జాతీయాభిమానం ప్రకటించారు.

"దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుకున్నా
ఒట్టి మాటలు కట్టిపెట్టోయ్
గట్టిమేల్ తలపెట్టవోయ్" అంటాడు.

- రవీంద్రుడి 'జనగణమన' కన్నా, బంకించంద్ర ఛటర్జీ 'వందేమాతరం' కన్నా ఇక్బాల్ చంద్ 'సారేజహాసే అచ్చా' కన్నా గురజాడ గీతం ఎంతో గొప్పదని విమర్శకులు కొనియాడడం ప్రశంసనీయం.

# రాయప్రోలు సుబ్బారావు

- పరదాస్యంలో చిక్కుకున్న భారతిని చూసి సామాన్యుని హృదయం పదును కత్తిగా మారుతున్నప్పుడు కవుల కలాలు మారడంలో ఆశ్చర్యం లేదు.
- నిద్రాణమైన శక్తులని జాగృతం చేసి బెట్టటానికి తన కవిత్వాన్ని ఆయుధంగా చేసినాడు రాయప్రోలు.

"ఏ దేశమేగినా, ఎందుకాలిడినా
ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనిన
పొగడరా నీతల్లి భూమిభారతిని
నిలుపరా నీ జాతి నిండు
గౌరవము"

అనే గేయంలో మాతృభూమి గొప్పదనాన్ని గూర్చి వివరించారు.

## చెరకువాడ వెంకటరామయ్య

## దామోజీపురపు వెంకట నరసింహారావు

- జాతీయోద్యమంలో పాల్గొని ప్రచారగేయాలు వ్రాసిన వారు వీరు.
- వీరు వ్రాసిన "జాతీయగీతములు" (1921) అనే సంకలనంలో ఉన్నాయి.
- ఆ రోజుల్లో మేలుకొలుపు పాటలు అసంఖ్యాకంగా వచ్చాయి.

"మేలుకో సుచరిత్ర మేలుకో భరతపుత్ర
మేలుకో చిరమిత్ర మేలుకో
లోకమాన్యమున్న శుక్ర నక్షత్రంబు
వేకువదెల్పెను మేలుకో
అసహాయోధ్యమకుక్కుట నాదము
లెసగుచున్నవి మేలుకో

# గరిమెళ్ళ సత్యనారాయణ

- మాకొద్దీ తెల్లదొరనము అనే పాటను రాయడమే కాకుండా, తెలుగునేల నాలుగు చెరగులా ఆలపించి, ప్రజలను ఉర్రూతలూగించి, బ్రిటీష్ సామ్రాజ్యవాద ప్రభుత్వాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రజాతీయ మహాకవి గరిమెళ్ళ సత్యనారాయణ.

మాకొద్దీ తెల్లదొరతనము

దేవ మాకొద్దీ తెల్లదొరతనము

మా ప్రాణాలపై పొంచి మానాలు హరియించె ॥మాకొద్దీ।

గరిమెళ్ళ సత్యనారాయణ
దామోజీపురపు వెంకట నరసింహారావు
కవికొండల వెంకటరావు
త్రిపురనేని రామస్వామి చౌదరి
బసవరాజు అప్పారావు
నూకల సుబ్బారావు గుప్తా
కాశీవిశ్వనాథం

విశాలాక్షి
వేజండ్ల వెంకట సుబ్బయ్య
తెన్నేటి సూరి
మిక్కిలినేని భగవంతరావు
మరియు 8 మంది ఇతర కవుల గేయ ఖండికలు పొందుపరచడం జరిగింది.

# ముగింపు

- స్వాతంత్ర్యోద్యమానికి తెలుగు గేయకవులు చేసిన సేవ అజరామరమైంది.
- జనాన్ని మేల్కొలపడం, సంఘటనలను వివరించి వాటిపట్ల చైతన్యపరచడం, త్యాగమూర్తుల గొప్పతనాన్ని ప్రశంసించడం, తద్వారా సామాన్యులను సైతం త్యాగాలకు సిద్ధపరచడం.
- స్వాతంత్ర్య సమరంలోకి దూకడానికి అవసరమైన మానసిక శక్తినివ్వడం, భారతజాతంతా ఒక్కటే అని, భారతమాత అందరికీ అమ్మ అని, ప్రబోధించిన గేయాలు ప్రజాచైతన్యాన్ని ఉన్నతం చేయడమేగాక, తెలుగు గేయాన్ని